# నల్లోడు

## వి. స్నేహలత

మెత్తని మట్టిరోడ్డు మీద ఎంబాసిడర్ కారు దూసుకుపోతూంది. అందులో ఎనమండుగురు అమ్మాయిలు. సమ్మర్ హాలీడేస్‌కి సరదాగా స్పెండ్ చేయడానికి హైదరాబాద్ నుండి వచ్చిన రమ్య క్లాస్‌మేట్స్.

రమ్య ఆ గ్రామంలో ధనికులైన వారిలో ఒకరైన ధర్మారావుగారి ఏకైక గారాలపట్టి. రమ్య డ్రైవ్ చేస్తూంది. అందరూ ఉల్లాసంగా హిందీ సినిమా పాటలు పాడుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. ఊరి చివర రమ్య వాళ్ళ తోటలు చూసిరావాలని సరదాపడి బయలుదేరారు.

కొంతదూరం వెళ్ళాక 'రమ్యా! ఇక్కడ కాస్సేపు కారు ఆపు. పెద్ద గొడుగులా ఆ చెట్టు ఎంత అందంగా ఉందో! దానిక్రింద కాస్సేపుండి వెళ్దాం" శిల్ప అనే అమ్మాయి అనడంతో 'ఓకే!' అంటూ కారాపింది రమ్య. అందరూ దిగి ఆ చెట్టు నీడన చేరారు.

"మధ్యలో హాల్ట్ ఏమిటే బాబూ! త్వరగా మీ తోటలు చూసి ఎండ ఎక్కువ కాకముందే యింటికి వెళ్ళిపోదాం" చిత్ర అనే అమ్మాయి అంది.

"కాస్సేపుంటే ఏం కొంప మునిగిపోదులే. శిల్ప కోరికనెందుకు కాదనాలి." రమ్య అంది.

దూరం నుండి గణగణ గంటల మ్రోత విని ఆవైపు చూశారు. ఎడ్లబండి. దానిమీద నల్లని అబ్బాయి. కొత్తపంచె, కొత్త చొక్కా! కొత్తటవల్ మెడ మీదుగా ముందుకి వేసుకుని ఉన్నాడు. రెండు చెవుల్లోనూ రెండు మందారాలు. నుదుటున పంగనామం. చూడడానికి ఫన్నీగా ఉన్నాడు. దానికి తగినట్టు కొన్ని పాత తెలుగు సినిమా పాటలు కలగా పులగంగా యాస భాషతో, పెద్ద గొంతుతో పాడుతూ బండి తోలుతున్నాడు.

అందరికీ నవ్వాగడంలేదు ఆ అవతారం చూసేసరికి.

"వాడిని ఒక ఆట ఆడిద్దాం" ఆకతాయి పిల్ల శ్వేత అంది.

అందరూ 'సై' అన్నట్టు ముందుకి కదిలారు.

శిల్ప మాత్రం 'మనకెందుకే' అని వారించింది.

"ఏయ్! పప్పుసుద్దా! నువ్వూరుకో. నీకు ఒక సరదా ఉండదు. ఏమీ ఉండదు" గీత అంది.

బండి సమీపిస్తుండగా చిత్ర అంది, "ఏయ్! నల్లోడా! బండి ఆపు."

బండిని ఆపి సిగ్గుతో మెలికలు తిరుగుతూ కళ్ళు మూసుకున్నాడు అతను రెండు చేతులతోనూ.

"కళ్ళు మూసుకుంటావేం? అమ్మాయివా సిగ్గుపడ్తున్నావ్?"

"పైటలు లేకుండా మిమ్మల్ని సూత్తుంటే నాకు శానా సిగ్గేత్తందండి."

అందరూ గొల్లున నవ్వారు అతని మాటకి.

"మాకు లేని సిగ్గు నీకెందుకు?"

"అలా సూత్తే తప్పుకాదాండి?"

"కాదులే! మా డ్రెస్సులు ఫాషన్‌విలే! కళ్ళు మూసుకోనక్కర్లేదు."

"అలాగాండి" అంటూ కళ్ళకున్న చేతుల్ని తీసి కళ్ళు తెరిచాడు.

"నీ పేరేంటి?" చిత్ర అడిగింది.

"ఇందాక మీరు పిలిచారుగా! అందరూ నన్నట్టాగే పిలుత్తారండి."

"నీకసలు పేరు లేదా?"

"ఎందుకు లేదండి. మా అమ్మ నాకు 'గోపాలకిష్టుడు' అని పేరు పెట్టిందండి. మా అమ్మ ఒక్కతే 'కిష్టుడూ' అని పిలుత్తదండి."

"రూపానికి తగ్గపేరే!" మళ్ళీ గొల్లున నవ్వులు.

"అందరూ నల్లోడంటే నీకు కోపం రాదా?"

"కోపమెందుకండీ! నేనేం తెల్లోడినా? అయినా ఆ దేవుణ్ణే అన్నారు."

"దేవుణ్ణి అన్నారా?"

"అలా ఆచ్చరపోతారేటండీ! ఆ కిష్ట భగవానుణ్ణి అనలేదా? ఆయన పరమాత్ముడు కనక 'నల్లనయ్య' అన్నారు. నేను పనోడిని కనక 'నల్లోడు' అంటున్నారు."

"నువ్వు బలేగా మాట్లాడ్తున్నావే!"

అతను సిగ్గుపడిపోయాడా మాటకి.

"నువ్వు కొత్త పెళ్ళికొడుకివా?"

"కాదండి. ఈయాళ నా పుట్టిన రోజంటండి. మా అమ్మ తలంటి కొత్త బట్టలేసిందండి. దేవుడి దగ్గర దణ్ణం పెట్టించి ఈ పువ్వులు నా చెవిలో పెట్టిందండి." అతని అమాయకత్వానికి అందరూ విరగబడి నవ్వారు.

అందరిలోకి గడసరి చిత్రకి మరీ సరదాగా ఉంది. ఇంకాస్త ఆట పట్టించాలనుకుంది.

"బ్రహ్మదేవుడు నిన్ను తారుముద్దతో చేశాడా?"

"ఏమిటే ఆ మాటలు?" శిల్పకి నచ్చలేదు చిత్ర మాట.

"ఉష్ నువ్వూరుకో శిల్పా!"

చిత్రకి సమాధానంగా అతను "ఆ బెమ్మదేవుణ్ణి అడిగి చెప్తాలెండి" అన్నాడు.

ఆ మాటకి విరగబడి నవ్వారు.

వట్టి అమాయకుడు అనుకున్నారు.

"బ్రహ్మదేవుడి ఎడ్రెస్ నీకు తెలుసా?"

"తెలుసండి. మా యింటికి రెండిళ్ళ అవతలండి బెమ్మదేవుడిల్లు."

పిచ్చిసన్యాసి అని నవ్వుతున్నారు.

"లేకపోతే ఏంటండి మీ ఎకసక్కేలు. తెల్లతోలుండడం మీ గొప్పా? నల్లతోలు నాకుండడం నా తప్పా?"

అప్పుడు తెల్లమొహాలేశారు. అనుకున్నంత తెలివి తక్కువవాడు కాదనిపించింది.

"మంచి పాయింటే తీశాడు?" శిల్ప అంది.

"పెద్ద సదువులు సదువుకున్నట్టున్నారు. మీరేంటో? మీ సదువులేంటో! నా బండిని ఆపిమరీ నన్ను గేలిసేత్తన్నారు."

"ఏయ్! మా చదువుల్నే అంటావా?" కస్సున లేచింది చిత్ర.

"ఈ పల్లెటూరి బైతుతో మనకేమిటే ఊరుకో." శ్వేత అంది.

"ఇదుగో అమ్మాయిగార్లూ! మా పల్లెటూరోళ్ళు, మా పేదోళ్ళు కష్టపడి పండిత్తేనే మీ గొప్పోళ్ళు దరిజాగా నాలుగు రకాలు వండించుకు తింటున్నారు. తెలుసుకోండి. మా పల్లెటూరిని తక్కువ సేయకండి." రుసరుస లాడుతూ "యాళ్ళ సదువులేంటో ఈళ్ళేంటో" అంటూ బండి ఎక్కి ఎద్దుల్ని అదిలించాడు. గణగణ శబ్దంతో బండి కదిలింది.

"వెధవ! చూడు ఎంత పొగరుగా మాట్లాడాడో!"

"చిత్రా! ఎందుకే అలా అంటావు. అతను

చెప్పింది నిజమేగదా! పల్లెటూరు దేశానికి 'పట్టుకొమ్మ' అంటారుగదా!''

"శిల్పా! నువ్వు నోరుమూసుకో! వాడిని సపోర్ట్ చేస్తావేమిటి?''

"సపోర్ట్ చేయడంకాదు, వాస్తవంగదా అంటున్నాను.''

"అలాగేంతల్లీ!'' చిత్ర ఎగతాళిగా అంది.

"ఇంక మనమూ కదుల్దాం.''

అందరూ కారెక్కగా రమ్య స్టార్ట్ చేసింది.

"ఆ నల్లోడి బండి చాలా దూరం వెళ్ళింది. మనం దానిని ఓవర్‌టేక్ చెయ్యాలి. చిత్ర మాటతో రమ్యకి హుషార్ వచ్చేసింది. ఆ హుషార్ ఎంతోసేపు నిలవలేదు. కొంచెం దూరం వెళ్ళగానే కారు ట్రబుల్ యిచ్చింది. అందరూ కారు దిగి ఎంత ట్రై చేసినా కదల్లేదు. అరగంట తిప్పలుపడినా కారు మొండికేసింది.

"మైగాడ్! ఇప్పుడెలాగ?''

బిక్కమొహం పెట్టింది రమ్య.

దరిదాపుల్లో జనసంచారం లేదు. మండుటెండ.


"మీ నాన్నగారు డ్రైవర్‌ని తీసుకెళ్ళమంటే వద్దన్నావు. మీ అమ్మగారు బ్రేక్‌ఫాస్ట్ కడుపునిండా తినండి అంటే అదీ చేశాంకాదు. కాస్సేపాగితే కడుపులో ఎలకలు పరుగెడతాయి.'' శ్వేత అంది.

"అందుకే పెద్దల మాట చద్ది మూట అన్నారు.''

శిల్ప కామెంట్.

"నువ్వు నోరుమూసుకో! పెద్ద ఆరిందాలా మాట్లాడుతావ్!'' రమ్య విసుక్కుంది.






## టీవీలో సుమన్

దాదాపు రెండువందల సినిమాల్లో నటించిన సుమన్ ఇప్పుడు టీవీలోకి అడుగుపెట్టాడు. ఇరవై అయిదేళ్లుగా తను అనేక క్యారెక్టర్స్ చేసానని, ఖాళీగా ఉండడం ఇష్టంలేక టీవీ సీరియల్స్‌లో నటిస్తున్నానని చెప్తున్నాడు. దాంపత్యం సీరియల్‌లో నటిస్తూ, ఖాళీ సమయంలో తన పాపకు హోమ్‌వర్క్‌లో హెల్ప్ చేస్తూ తెలుగుదేశం పార్టీకి సపోర్ట్ చేస్తున్నాడుట!

-శశి




దూరం నుండి నలుగురు కుర్రాళ్ళు రావడం చూశారు.

"వీళ్ళేమైనా హెల్ప్ చేయగలరేమో!" ఆశగా అంది గీత.

వాళ్ళు దగ్గరకు వస్తుంటే వాళ్ళ వెకిలి నవ్వుల్ని బట్టి తెలుసుకున్నారు వాళ్ళు హెల్ప్ చేసే రకం కాదు సరిగదా తమని భయపెట్టే రకమని. నిజంగా అలాగే అయింది.

ఆ కుర్రాళ్ళలో ఒకడు 'బస్తీ భామలుర్రోయ్. పల్లెని చూడవచ్చార్రోయ్' అని, ఇంకొకడు 'మండుటెండలో పిక్నిక్కొచ్చార్రోయ్! పాపం వండు వెన్నెలనుకున్నార్రోయ్' అని పాటలా పాడుతూ వెకిలి నవ్వులు నవ్వుతూ భయపెడుతున్నారు.

అమ్మాయిలందరూ గజగజలాడుతున్నారు.

చిత్ర కాస్త ధైర్యం చేసింది.

"ఏమిటా వాగుడు? మీదారిన మీరు పోరాదూ!"

"అబ్బ! అదెలా కుదురుతుంది?"

"ఈ భామ బలే బాగుందిరోయ్" ఒకడు శిల్ప భుజంమీద చెయ్యివేశాడు.

శిల్ప కెవ్వుమంది భయంతో.

"ఒరేయ్!" ఈ మూడక్షరాలకేక ఆ పరిసరాలు ప్రతిధ్వనించేలా మారుమ్రోగింది.

కొంచెం దూరాన బండిమీద ఉన్న వ్యక్తికేక అది. బండి మీద నిలబడి ఒక చేత్తో ఎడ్లకు కట్టిన పగ్గాలు, ఒక చేత్తో కొడవలి ఎత్తి పట్టుకుని ఉన్నాడు.

బండినిండా ముంజకాయ గెలలు. అల్లరిలో మగపిల్లలు, భయంతో ఆడపిల్లలు ఎడ్లబండి గణ గణ గంటల ధ్వనిని ముందు వినిపించుకోలేకపోయారు. ఆ కేకకి తిరిగి చూశారు.

"అయ్యబాబోయ్! నల్లోడురోయ్!"

"చేతిలో కొడవలి కూడా ఉందిరోయ్!" నలుగురు అబ్బాయిలూ పరుగుతీశారు.

'అమ్మయ్య! ఆపద్బాంధవుడిలా సమయానికి వస్తున్నాడు.' అనుకున్నారు అమ్మాయిలంతా.

"ఏంటమ్మాయిగార్లూ! ఎండలో నిలబడ్డారు?" బండి ఆపి అడిగాడు అతను దగ్గరకి వచ్చాక.

"మా కారు చెడింది. కదలడం లేదు." బిక్కమొహంతో చెప్పింది రమ్య.

"మాకు బాగుచెయ్యడం అంతగా రాదు."

"మరెట్టా బయలుదేరారండి ఈ ఇంజను బండిని నమ్ముకుని?"

ఇంకోసారైతే కోపం వచ్చేదేమో అతని మాటకి. సమయానికి వచ్చి ఆ వెధవలని పారిపోయేటట్టు చేశాడన్న కృతజ్ఞతాభావం కలిగి కోపం రాలేదు.

"ఆకలి దహించుకుపోతూంది."

"దాహంతో గొంతు ఎండిపోతూంది." వాళ్ళల్లో వాళ్ళు అనుకుంటున్నారు.

"ప్లాస్టిక్ ముంతలు తెచ్చుకోలేదా అమ్మాయిగార్లూ?"

"ప్లాస్టిక్ ముంతలా?" తెల్లమొహం వేశారు.

"అదేనండీ! చల్లన్నీళ్ళు తెచ్చుకుంటారే బయట కెళ్ళేటప్పుడు.. అయ్యండీ."

"కూల్ పాట్స్ కాబోలే!"

"తెచ్చుకోలేదు."

"అయ్యోరామ! ఆమాత్రం తెలీదాండి. మీ సదువులేంటో? మీరేంటో!"

తమ తెలివితక్కువతనం ఎత్తి చూపించినట్టు అనిపించినా ఈసారీ కోపం రాలేదు వాళ్ళకి.

నిజమేగదా! అనిపించింది. తోటలు చూడాలన్న సరదాలో మంచినీళ్ళ సంగతే గుర్తురాలేదు.

చిత్ర అంది- "మీ నాన్నగారు టౌన్‌కి వెళ్తాన న్నారు. సాయంత్రానికిగాని రారు.

"అమ్మ గాబరా పడ్తుంటుంది. మన ఖర్మ ఇలా కాలింది ఈవేళ." రమ్య అంది.

అతను ఒక్క నిమిషం ఆలోచించి "ఉండండి. ఇప్పుడే వత్తా!" అంటూ బండిని వెనక్కి తిప్పి అతి వేగంగా ఎడ్లను పరుగెత్తించాడు.

"వచ్చి ఏం చేయగలడులే!" అంటూ ఉసూరుమంటూ నిలబడి ఉన్నారు. దరిదాపుల్లో నీడనిచ్చే చెట్టు కూడా లేదు.

ఒక్క పావుగంటలో తిరిగి వచ్చాడతను.

"అమ్మాయిగార్లూ! బండి ఎక్కండి."

"నీ ముంజెకాయలేవీ?" ఖాళీ బండిచూసి అడిగింది రమ్య.

"సెప్తాగా! ఎక్కండి తొందరగా! ముఖాలెలా వాడిపోయాయో! మీకారు సంగతి నేను సూత్తాగా!"

"నువ్వెలా చూస్తావ్?"

"ముందు ఎక్కండి. చక్రం పట్టుకుంటాను. జాగరతగ ఎక్కండి. మీ కారుకొచ్చిన భయం లేదులెండి."

"ఏం చేద్దామే?" రమ్య అడిగింది.

"ఎలాగోలా ఎక్కుదాం. మనల్ని ఇంటికి చేరుస్తాడేమో!" చిత్ర అనడంతో అందరూ అవస్థపడి బండి ఎక్కారు.

అతను బండిని ఇంటివైపుకి కాక మళ్ళీ వెనక్కి తిప్పి వేగంగా పోనిస్తుంటే వాళ్ళకి గాబరా పుట్టింది.

ఒకవైపున అలవాటు లేక బండి కుదుపులకి పడి

పోతామన్నంత భయం.

"ఏయ్! ఎక్కడికి ఇటు తీసికెళ్తున్నావ్?" చిత్ర అరుపుని పట్టించుకునే స్థితిలో లేనట్టు బండిని వేగంగా తోలుతున్నాడు.

తాము అంతకు ముందు ఏడిపించినందుకు ప్రతీకారంగా ఏదైనా చేయడుగదా అనే అనుమానం అమ్మాయిల మనసుల్లో తలెత్తింది. ఊరిచివరి వరకూ తీసికెళ్ళి వదిలేస్తాడేమో!

పది నిమిషాల్లో ఒక పెద్ద చెట్టు దగ్గర బండి ఆపాడు. ఒక ప్రక్కన ముంజెకాయల గెలలున్నాయి.

"ఈ చెట్టునీడన కూకోండి." తను పరచిన గడ్డి మీద చూపించాడు.

"మెత్తటి సోపాల్లో కూకునే మీరు కటిక నేలమీద కూకోలేరని, మీ బట్టలు మాసిపోతాయని గడ్డి పరిచాను. కూకోండి."

'ఎంత మంచి మనసు!' అనుకున్నారమ్మాయిలు.

చల్లని నీడ! హాయిగా ఉంది ప్రాణం.

అతను అన్నదే తడవుగా కూర్చున్నారంతా.

ముంజెకాయల్ని తన పదునైన కొడవలితో చకచకా కోసేస్తూ "ఇయ్యి తినండి ముందు. కడుపులో చల్లగుంటది. మీ పట్నం మిఠాయిలు రుచి, ఈటి రుచి ముందు బలాదూర్!" అన్నాడు.

"ఎలా తింటాం? స్పూన్ లేకుండా!"

ఆ మాటకి పకపకా నవ్వి, "ఇయ్యి చెంచాలతోనూ, గరిటలతోనూ తినరండి. బొటనవేలు ముంజెకాయలో దూర్చి వేలు పైకెత్తితే ముంజె వత్తది. అప్పుడు తినేయడమే!" చేసి చూపించాడు కూడా.

"బలే బాగున్నాయి." అంటూ తింటున్నారు. అతను ఏవేవో కబుర్లు చెప్పేస్తూ చకచకా ముంజెకాయలు కోసి ఇస్తున్నాడు.

"అవునూ! ఇందాక ఆ రౌడీలు నిన్ను చూడగానే హడలిపోయి పారిపోయారు. నువ్వంటే అంత భయమా?" చిత్ర అడిగింది.

"మరి భయంకాదేంటండి. నా సంగతి ఆళ్ళకి బాగా తెలుసు. తెల్లోడి గుండెల్లో అల్లూరి శీతారామరాజు నిదరోయినట్టు, ఆ పోకిరీ యెదవల గుండెల్లో నేను నిదరోనేటండి."

ఆ పోలికకి ఆశ్చర్యపోయారు. ఈ నల్లోడికి దేశ చరిత్ర కూడా తెలుసే!

"ఒకపాలేం జరిగిందంటేనండి... మా అయ్యగారి కొడుకు ఒక ఆడ కూతుర్ని ఒంటరిగా చూసి పైట పట్టుకుని గడ్డివాము చాటుకి లాక్కుపోయాడండి. టయానికి నేనటే ఎల్తుంటే ఆ పిల్ల చూసింది కాబోలు...

"నల్లోడా!" అని పెద్ద కేక పెట్టిందండి."

"ఆఁ ఆ తర్వాత ఏం జరిగింది?" చిత్ర ఆసక్తిగా అడిగింది.

"అయ్యబాబోయ్! ఏటా తొందర? సెపుతున్నా గదండి. ఒక్కపరుగు తీసి ఆడి చెంప పగలగొట్టానండి.

"ఏమిటీ మీ యజమాని కొడుకునే కొట్టావా?"

"మరి కొట్టక?"

"అతనూరుకున్నాడా కొడితే?"

"నా దెబ్బకి గూబ అదిరిపోయి ఉంటది. దబ్బున కిందపడ్డాడు. మరెంత సేపటికి లేచాడో తెలీదండి. ఆ పిల్ల నాకు దణ్ణం పెట్టి తనదారిన తను పోయింది. నాదారిన నేను పోయాను."

"ఊఁ తర్వాత. బలే ఇంటరెస్టింగ్ స్టోరీ చెప్తున్నాడుగదే!"

"తర్వాతేముందండి? ఆడిబాబు, అదే మా అయ్యగారు నన్ను చావబాదారండి. 'నీకెందుకు? చూసీ చూడనట్టు పోవాలిగాని' అన్నారండి. అది అన్నేయంగదండీ! భారతంలో ఒక యదవ, ఆడ కూతురు పైట లాగుతుంటే అంత పెద్ద మడుసులుండీ సూత్తా ఊరుకున్నారుగానండి, మావూరి ఆడకూతురు పైటలాగితే నేను సూత్తా ఊరుకోంటానేటండి.

ఊరుకుంటే ఎంత పెమాదం జరిగిపోయేదండి. చావు దెబ్బలు తింటే తిన్నానుగాని ఒక మంచి పని సేసాననుకున్నానండి. మా అమ్మా అలాగే అందండి."

నోళ్ళు వెళ్ళబెట్టి వింటున్నారు అమ్మాయిలంతా.

'ఈ నల్లోడు సామాన్యుడు కాడు.' అనుకున్నారు.

"మా అయ్యగారి కొడుకు పట్నంలో పెద్ద సదువు సదువుకుంటున్నాడండి. అమ్మాయిగార్లూ! మీక్కోపం వత్తే వత్తదిగానండి పెద్ద సదువులతో అందరికీ మంచి బుద్ధి రాదండి."

"ఆహా! బలే కొటేషన్!" శిల్ప మెచ్చుకుంది అతని మాటకి.

"నేను ఒక గంటలో తిరిగొత్తా!" అంటూ లేచాడు.


"ఎక్కడికి?"

"సెప్తాగా! ఏ పోకిరీయెదవైనా వత్తే, 'నల్లోడా!' అని అరిచారంటే చాలు ఆడే పారిపోతాడు..."

బండి ఎక్కి అతి వేగంగా పోనిచ్చాడు.

గంటలో తిరిగొచ్చాడు.


"మీ కారు బాగవ



# మసాజ్ సెంటర్లు

వింత వింత వార్తల్ని చూసినా, చదివినా మైండ్ ఫ్రెష్‌గా అయ్యి, రిలాక్స్ అవుతుందిట. రోడ్డు ప్రమాదాలకి కారణాలు డ్రైవింగ్‌లో టైడ్ అయిపోవడమే అని తేలడంతో, థాయిలాండ్ ప్రభుత్వం హాయిగా ఓ పరిష్కార మార్గాన్ని సూచించింది. అన్ని పెట్రోల్ బంకుల పక్కనే మసాజ్ సెంటర్లను ఓపెన్ చేయించింది. పెట్రోల్ పోయించుకోవడానికి వచ్చినవారు, ఓ గంటసేపు హాయిగా ఈ మసాజ్ సెంటర్లలో రిలాక్సయి వెళ్ళడం వలన మెంటల్‌గా, ఫిజికల్‌గా హ్యాపీగా డ్రైవ్ చేయగలిగి, యాక్సిడెంట్స్ చేయడానికి అవకాశం లేదనీ తేలిందిట. వాహనాల యాక్సిడెంట్స్‌కి ఒత్తిడి శక్తే కారణం అయితే, ఈ మసాజ్‌లు రిలాక్సేషనే. ఈ ఆలోచన నేషనల్ హెల్త్ ఫౌండేషన్ వారిదే. ప్రధాన రహదారుల మీద ఈ మసాజ్ సెంటర్లు నెలకొల్పడం, ఆడవాళ్ళ చేత మసాజ్ చేయించడం మగాళ్ళకి చెప్పలేనంత హుషారుని, కిక్కునీ ఇస్తున్నాయట. సో, ఇక మన ఇండియా వారికి ఈ ఆలోచన వస్తే... మజానే! మజా!

– శశి





## అంకితం

"కుల వ్యవస్థని ఖండిస్తూ నువ్వేదో పుస్తకం రాశావుటగా? దాన్నెవరికి అంకితమిచ్చావ్?"

"మా కుల సంఘం నాయకుడికి!"

– భానుకిరణ్ (సీతాఫల్‌మండి)

## అందువల్లే కదా?

"మా పనమ్మాయి మోజులో పడి మీ అన్నయ్యగారు నన్నసలు పట్టించుకోవ ఁవమే మానే..రాదినా" సంతోషంగా చెప్పిం.ి సత్యవతి.

"దానికి బాధ పడాల్సిందిపోయి ఇంత సంతోషంగా చెబుతున్నావేంటి?" ఆశ్చర్యంగా అడిగింది అనసూయ.

"భలేదానివే. అందువల్లే కదా నేను టీవీలో వచ్చే సీరియల్స్ అన్నీ మిస్ కాకుండా చూడగలుగుతున్నాను" మరింత సంతోషంగా చెప్పింది సత్యవతి.

–భానుకిరణ్
(సీతాఫల్‌మండి)



డానికింకా టయింపడద్దిలెండి" అని చతికిలబడ్డాడు.

"కారు బాగవడమేమిటి?"

"ఎక్కడికెల్ళి వచ్చాననుకున్నారు. మెకానిక్కాయన్ని తేవడానికి ఎళ్ళాను. మీకారక్కడ బాగవుతుందిలెండి."

"సరేగాని నీ ముంజెకాయలెంత ఖరీదు చేస్తాయి?"

"ఎందుకండి అట్టా అడుగుతున్నారు?"

"నీకాయలన్నీ తినేశాంగదా! డబ్బులివ్వద్దా?"

"ఇంకానయంగాదండి. మీదగ్గర డబ్బులుచ్చుకుంటానేటండీ! అయినా ఆ కాయలు మా అయ్యగారి తోటలోయండి. వూరికే వచ్చినయ్యే! మా అయ్యగారి కూతుళ్ళు, కోడళ్ళు ఆళ్ళ పిల్లలు పట్నం నుండి వచ్చారండి. ఆళ్ళకోసం కాయలు తెమ్మంటే తెత్తున్నానండి."

"మరి వాళ్ళకెలాగ?"

"ఈయాళ కాకపోతే రేపు తింటార్లెండి. ఆళ్ళకేమండి, బంగ్లాల్లో కూకుని ఏదో ఒకటి నములుతానే ఉంటారులెండి. ఎండలో, దాహంతో ఇదవుతున్న మీకు ముఖ్యంగానండి."

"మరి మీ అయ్యగారు కాయలు తేలేదని తిట్టరా?"

"తిట్టడమేటండీ! కొడతారు కూడా!"

"అమ్మో! కొడతారా?"

"మా అయ్యగారికి మామూలుగా కొడితే తృప్తి ఉండదండి. నా ఒంటి మీద చొక్కా తీయించి కొడితేగాని ఆయన కోపం చల్లారదండి.

"అయ్యబాబోయ్! అంతగా కొడతారని తెలిసి మాకెలా యిచ్చావ్?"

"నాకా దెబ్బలు ఒక లెఖ్ఖేటండి."

"అయ్యయ్యో! మాకోసం దెబ్బలు తింటావా?"

"ఏటండీ అంత బాధపడిపోతారు. నాకలవాటేలెండి. మా అమ్మ కాపడం పెడితే తెల్లారేటప్పటికి దెబ్బలు మాయం."

"చిన్న దెబ్బ తగిల్తేనే గిలగిలా లాడిపోతాం మేము. అంతగా దెబ్బలు తినడానికి నీకు భయం ఉండదా?" శిల్ప అడిగింది.

"మీరు గొప్పోరు. మీకు సుఖాలలవాటు. మాకు కష్టాలలవాటు. ఘంటసాల గారు ఎప్పుడో పాడారండి, 'శాకి రొకరిది, సౌఖ్యం ఒకరిది సాగదింక' అని. ఏం మారిందండి పెపంచం. గొప్పోళ్ళు సుఖంగా బతికేత్తన్నారు. మా కష్టాలలాగే ఉన్నాయి."

ఈ చదువురానివాడి నోట వచ్చే ప్రతి మాటా విలువైనదనిపించింది కొందరమ్మాయిలకి.

"పదండి.. పదండి.. మీకారు ఈపాటికి బాగై ఉంటది" అని కదిలాడు.

అమ్మాయిలూ లేచారు. వాళ్ళు కారు దగ్గరకు చేరేటప్పటికి కారు రిపేరై ఉంది.

రమ్య రిపేర్‌కి డబ్బులివ్వబోతే, "మీరు ధర్మారావుగారి అమ్మాయిగారు కదండీ. నాన్నగారి దగ్గర తీస్కుంటానులెండి డబ్బు. మీ కార్లని నేనే రిపేర్ చేస్తుంటాను" మెకానిక్ అన్నాడు.

అందరూ కారు దగ్గరకు నడుస్తున్నారు.

"పాపం! మన వల్ల అతను దెబ్బలు తింటాడేమో ఇంటికెళ్ళి."

శిల్ప సానుభూతి చిత్రకి నచ్చలేదు.

"నువ్వెందుకే అలా ఫీలవుతావ్! నల్లోడు తనకి దెబ్బలు అలవాటే అన్నాడుగా!"

"హుఁ, బాగా చెప్పావు. మనం అతన్ని ఎగతాళి చేసి టీజ్ చేసినా అతను మనకి ఎంత హెల్ప్ చేశాడు. అతను సమయానికి రాకుంటే ఆ రౌడీ వెధవలతో మన పరిస్థితి ఎలా ఉండేదో ఆలోచించు.

మెత్తని సోఫాల్లో కూర్చునే మనం, కటిక నేల మీద కూర్చోలేమని, మన డ్రెస్‌లు మాసిపోతాయని చెట్టుక్రింద గడ్డిపరచి మనకి సదుపాయంగా చేశాడు. తను దెబ్బలు తినడానికి కూడా సిద్ధపడి మన దాహాన్ని, ఆకలిని తీర్చాడు. కనీసం 'సారీ'గాని, 'థాంక్స్'గాని చెప్పాలన్న సంస్కారం మనకి లేదు.

ధనవంతులమనే అహంకారం, పెద్ద చదువులు చదువుకున్నామనే గర్వం మన నరనరాల్లో జీర్ణించిపోయింది.

అతను అన్నట్టు పెద్ద చదువులతో అందరికీ మంచిబుద్ధి రాదు. చదువురాని అతని దగ్గర మనం ఒక పరమసత్యం తెలుసుకున్నాం."

ఈసారి శిల్ప మాటలని ఎవరూ వ్యతిరేకించలేక పోయారు. పైగా 'నిజమేనే శిల్పా!' అన్నారు.

వెనక బండిలో మెకానిక్‌ని ఎక్కించుకున్న అతనికి చేయి ఊపుతూ 'బై గోపాలకృష్ణా' అంది శిల్ప.

తర్వాత అందరూ అందుకున్నారు. "బై! బై! గోపాలకృష్ణా!"

"అమో! అమ్మో! మా అమ్మలాగా ఎంత తియ్యగా నాపేరుతో పిలుత్తున్నారండి! అమ్మాయిగార్లూ! దండాలండి."

హారన్ మోగిస్తూ కారు కదిలింది. గణగణ గంటలతో బండి కదిలింది.

★

